[illegible]

## "ప్రిస్టేజ్"

సంక్రాంతి పండక్కి తన భార్య కోరిక నెరవేర్చటానికి, ఒక అమెరికన్ జార్జెట్ చీరకొన్నాడు అహోబలావు. చీరపాకెట్, చేతిలో పట్టుకుని గబాగబా ఇంటిముఖం పట్టాడు. 'చీరెని తన భార్య మెచ్చుకుంటుంది. పక్కింటివాళ్ళు, ఎదురింటివాళ్లు కూడ మెచ్చుకుంటారు' అనుకుంటూ ఇల్లు చేరాడు అహోబలావు. గడపలో నిల్చునున్న భార్య గజలక్ష్మికి చీరెను చూపాడు.

ఏమండి, మీా కేమైనా మతిపోయిందా? ఉరుములాంటి కంఠంతో అరిచింది గజలక్ష్మి. ఉలిక్కిపడ్డాడు అహోబలావు.'ఏమిటి, ఏమయిందే'అన్నాడు తెప్పరిల్లి. "యీ వంగపూల్ కలర్లో, నాకెన్ని చీరెలున్నాయి మీాకు తెలీదా, అసలు యీ అమెరికన్ జార్జెట్ చీరంటే నాకిష్టం వుండదని చెప్పానా.. యింతకీ, దాని రేటెంత" అడిగింది గజలక్ష్మి.

"మూడొందలే" నాన్చుతూ చెప్పాడు అహోబలావు.

"అమ్మో.. అమ్మో..మూడొందలే..వారం రోజుల క్రితం యిదే చీర రెండొందల యాభైకి ఎదురింటి ఎల్లమ్మ కొన్నది. నెలకు యాభై రూపాయల చొప్పున ఇస్తుంది. మీారు ఒక్కసారిగా మూడొందలు తగలేసారుగా.. అంటూ తిట్టింది గజలక్ష్మి.

ఆరునెల్ల తర్వాత-

దీపావళి పండక్కి మంచి చీరె తెమ్మంది గజలక్ష్మి. ఆ సాయంత్రం అహోబలావు గుమ్మం ఎక్కగానే చేతిలోని పాకెట్ అందుకుని విప్పి చూసింది గజలక్ష్మి. "ఏం చీరండి ఇది" అనడిగింది సంబరపడుతూ. క్రింప్ పాలిస్టర్ బ్లెండ్ విత్ డిస్కో" అని క్రొత్త మాడల్ చెప్పాడు భయపడ్తూ

'అలాగా ఎంతండి.." అడిగింది గజలక్ష్మి.

క్రిందటిసారి (రేటు) చేదు అనుభవం గుర్తొచ్చి అబ్బే నూటయాభై రూపాయలే లెద్దు" అన్నాడు చప్పరిస్తూ.

"అబ్బో మావారెంత మంచివారు, సామర్థ్యంగలవారు ఇలాంటి చీరె మూడొందలిచ్చినా దొరకవంది. ఇంకొక్క చీరె కొనిపెట్టరూ అంటూ గంతులేసింది "అలాగే అంటు మేనువాల్చాడు అహోబలావు మంచం మీాద.

అరగంట నిద్రపోయాక మెలకువ వచ్చి లేచాడతను. ఇంటి ముందు పెద్ద చర్చలాంటి దేదో జరుగుతోంది. ఏమిటని అడిగాడు భార్యని. అబ్బే ఏం లేదండి మీారు తెచ్చిన చీరె బావుందని, అందరూ ఒక్కో చీరెకావాలని డబ్బులు తెచ్చారు.రేపు మీరు పదిచీరెలు పట్టుకురావాలి. డబ్బులు లెక్కపెట్టి చెప్పింది గజలక్ష్మి.

రెండు చేతుల్తో జుట్టు పీక్కున్నాడు అహోబలావు. "రెండొందల పాతిక యిచ్చి కొన్న చీరెను భార్యకి భయపడి నూటయాభై అని అబద్ధాలాడినట్లు ఎలా చెప్పాలి. పది చీరెలు కొనాలంటే ఏడొందల యాభై ఎలా (చేతిలోంచి) వేస్కోవాలి"అని దిగులు పట్టుకుంది

—కె. భూపతి

# ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

# 1986 పద్మాలయవారి

## నవలా నవమోహిని

# సస్పెన్స్ థ్రిల్లర్ నవలలపోటీ

# రూ.9,000 బహుమతులు

తెలుగు పాఠకుల అభిరుచులలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విజయవాడలోని "పద్మాలయా పబ్లికేషన్స్" సంస్థవారు ఆంధ్ర జ్యోతి సచిత్ర వార పత్రిక సహకారంతో పై నవలల పోటీని నిర్వహింప నిశ్చయించారు.

రచయితలు, రచయిత్రులు సమధికోత్సాహంతో పాల్గొని ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నవలల పోటీని విజయవంతం చేసి "మూడువేల రూపాయలు"చొప్పున"మూడు విడిబహుమతుల"ను గెలుచుకొని పాఠకుల్ని అలరింపగలరని ఆశిస్తున్నాము. ఈ పోటీ నిమిత్తం ఉత్తమ సస్పెన్స్ థ్రిల్లర్ నవలలను రచయితల, రచయిత్రుల నుంచి ఆహ్వానిస్తున్నాము.

### నిబంధనలు:

1)* బహుమతి పొందిన నవలలను పద్మాలయా పబ్లికేషన్స్‌వారు ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రికలో సీరియల్ అయాక పుస్తక రూపంలో ప్రచురించుకొనే హక్కును కలిగి ఉంటారు.

* బహుమతులు గెలుచుకొన్న మూడు సస్పెన్స్ థ్రిల్లర్ నవలలను పద్మాలయా సంస్థ ప్రకటిస్తుంది.
* ఈ నవలలకు వేరే 'రెమ్యూనరేషన్' అంటూ ఉండదు.
* బహుమతి మొత్తమే పుస్తక రూపంలో ప్రకటించుకోవడానికి కూడా హక్కులు కల్పిస్తుంది.

2)* పోటీకి పంపే నవలలు అరఠావు సైజులో 150-200 పేజీలకు మించకుండా ఉండాలి.

* కాగితానికి ఒకపక్కనే సిరాతో స్పష్టంగా వ్రాయాలి.

3)* అనువాదాలు, అనుకరణలు పంపరాదు.

* నవల తన స్వంతమని ఇంతకు ముందు అచ్చుకాలేదని, అనుకరణ, అనువాదం కాదని హామీ పత్రం రాసియివ్వాలి.
* కవరుపైన "పద్మాలయా వారి సస్పెన్స్ థ్రిల్లర్" నవలల పోటీకి అని స్పష్టంగా రాయాలి.
* అంగీకరించని నవలల వ్రాత ప్రతులను తిప్పిపంపడానికి వీలుగా తగిన పోస్టేజీ అతికించి, సొంత చిరునామా రాసిన కవరును విడిగా జతచేసి పంపాలి.

4)* నవలల పోటీ ఫలితాలు ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక 1986 సంక్రాంతి సంచికలో ప్రకటిస్తాము.

* బహుమతి పొందిన మూడు నవలలో ఒక నవల ప్రచురణ సంక్రాంతి ప్రత్యేక సంచిక నుంచి ప్రారంభం అవుతుంది.
* బహుమతుల నిర్ణయంలో ఆంధ్ర జ్యోతి సచిత్ర వార పత్రిక సంపాదకులదే తుది నిర్ణయం.
* బహుమతి ఫలితాల గురించి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.
* 'పద్మాలయా పబ్లికేషన్స్' సంస్థ విజయవాడవారు పుస్తకరూపంలో ప్రకటించడానికి అంగీకరించినవారే పోటీలో పాల్గొనాలి.
* మీా నవలలను—

ఎ డి ట ర్

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

పి.బి.712 విజయవాడ-520 010 కుపంపాలి

నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 15-11-1985